W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

1-3-2025







## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చిత్తశుద్ధితో పని చేయాలి

- మారుతున్న పోటీ వ్యవస్థకు అనుగుణంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి
- ఉన్న వనరులను ఉపయోగించుకొని పిల్లల జీవితాలు బాగు చేయండి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## పునరుజ్జీవం సాధ్యమేనా?

- జిల్లాలో బిఆర్ఎస్ భవిష్యత్తు ప్రశ్నార్థకం
- నాయకత్వ వైఫల్యం, కార్యకర్తల నిర్లక్ష్యం
- స్థానిక ఎన్నికల్లో కోలుకొనేనా..







# కీచక లెక్చరర్

## లైంగిక వేధింపుల లెక్చరర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

- పోక్సో కేసు నమోదు చేసి, ఉద్యోగం నుంచి బహిష్కరించాలి
- మహిళ కళాశాలలో మహిళా సిబ్బందినే నియమించాలి
- విద్యార్థినుల భద్రతపై ప్రభుత్వ లక్ష్యం ఏమిటి?
- నిర్లజ్జమైన లెక్చరర్లను తక్షణమే శిక్షించాలి
- ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు
- వామపక్ష విద్యార్థి, యువజన, మహిళా సంఘాల తీవ్ర నిరసన



విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి కళాశాలల బాట పడితే, అక్కడి లెక్చరర్‌గానే కాక, రక్షకుడిగా ఉండాల్సిన కొందరు బోధకులు నిందితులుగా మారిపోతున్న దురదృష్టకర పరిస్థితి చూస్తున్నాం. ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మైనర్ విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఓ లెక్చరర్‌పై పోక్సో కేసు నమోదు చేయాలని, అతన్ని ఉద్యోగం నుంచి బహిష్కరించాలని వామపక్ష విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ వ్యవహారంపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన విద్యార్థి సంఘాలు, ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించాయి.

ఖమ్మం - మహా

## రమణగుట్టలో.. కబ్జా కహానీ

- అమ్మకానికి ప్రభుత్వ భూములు
- గుట్టు చప్పుడు కాకుండా రమణ గుట్టలో ప్రభుత్వ భూములు అమ్మకాలు
- 2018 లో సర్వేనెంబర్ 64 లో కమ్యూనిటీ హాల్, బడికి కేటాయింపు
- 840 గజాల స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మాణం యత్నం
- నిర్మాణాన్ని అడ్డగించి స్థానికుల నిరసన
- ప్రభుత్వ భూమిని రక్షించి బడిని నిర్మించాలి
- బ్రిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజ్
- భూములు కబ్జాపైత్వరలో మంత్రిని కలుస్తాం: కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్





# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చిత్తశుద్ధితో పని చేయాలి

## మారుతున్న పోటీ వ్యవస్థకు అనుగుణంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

- ఉన్న వనరులను ఉపయోగించుకొని పిల్లల జీవితాలు బాగు చేయండి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, ఫిబ్రవరి- 28:మహా:** ఆధునిక విద్యలో మార్పులను అవగతం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల జీవితాలలో స్పష్టమైన మార్పు సాధించే దిశగా ఉపాధ్యాయులు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్నెస్పీ కాలనిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యా శాఖ ఆధ్వర్యంలో డిఎస్సి-2024 ద్వారా ఇటీవల నియామకమైన ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. బోధన అంశాలు తెలుగు, గణితం, ఇంగ్లీషు, ఈవీఎస్ బోధన, పాఠశాల, తరగతి గదులలో ఉన్న వనరులను సద్వినియోగం, స్వయంగా సౌకర్యాలు సృష్టించుకొని విద్యార్థులుకు అందించే ఆధునిక విద్య వ్యవస్థ పై నూతన ఉపాధ్యాయులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులను ఈ మూడు నెలల్లో బోధన అనుభవాలు, పాఠశాల పరిస్థితులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్య పై కొత్త టీచర్లు తమ, తమ అభిప్రాయాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలోని మార్పులకు సమానంగా ప్రతి పౌరుడుకి విద్య అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాథమిక విద్యపై దృష్టి సారించిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే ఆలయాలతో సమానమని, మన అమ్మ, నాన్న అదే పాఠశాలలో చదివి గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. సగటు మనిషి జీవితాన్ని అమ్మా, నాన్నల కంటే అధికంగా ప్రభావం చేసే అవకాశం ఉపాధ్యాయుడికి దొరుకుతుందని అన్నారు. మంచి చదువుతోనే అందరికీ సమాన అవకాశాలు అందే దిశగా ప్రయాణం జరుగుతుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులు సమాజానికి వెలుగునిచ్చేవారని, అసమానతలను తొలగించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ, మండల విద్యా శాఖ అధికారులు, నూతన ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు కృషి చేయాలి

**ఉపాధ్యాయులు తమ కెరీర్ లో పిల్లల కోసం పని చేస్తున్నామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని, తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో రాబోయే 10 సంవత్సరాలు గడిపిన తర్వాత వారిలో ఎంత మందిని ప్రయోజకులు చేశారు, ఎంత మంది విద్యార్థులు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగు చేశారు, ఎంత మంది విద్యార్థులను దేశం గర్వించ దగ్గ పౌరులుగా తీర్చిదిద్దారు అనే దానిపైనే ఉపాధ్యాయుని విజయం దాగి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిలో కసి పెంచి జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు పెద్ద, పెద్ద ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రమ పద్ధతిలో అవసరమైన మేర మౌళిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మనం వెళ్లే పాఠశాలలో ఆశించిన స్థాయిలో మౌళిక వసతులు, పిల్లలు, తల్లిదండ్రుల నుంచి స్పందన రాకపోయినా నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. జీవితంలో భవనాలు కట్టడం, పెద్ద, పెద్ద వాహనాలు కొనడం, పదోన్నతులు సాధించడం విజయాలు కావని, మనం ఎంత మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. అమ్మాయి చదివితే తరతరాలుగా కుటుంబాలు బాగుపడతాయని, బాలికలను చదివిస్తే సమాజంలోనే మార్పు వస్తుందని ఈ అంశాన్ని జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు.**

**అమెరికా, కెనడా వంటి దేశాలు సైతం వైఫల్యం పొందిన చంద్రయాన్ ప్రాజెక్టులను ఇస్రో సైంటిస్టులు విజయ వంతం చేశారని, అటువంటి సైంటిస్టులు అధికంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని అన్నారు. చంద్రయాన్ లో పని చేసిన శాస్త్రవేత్తల ఎదుగుదలకు కారణం ప్రభుత్వ ఉపాధ్యాయుడేనని, ఇది మీరంతా గుర్తుంచుకోవాలని అన్నారు.**

**మన జిల్లాలో విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టామని అన్నారు. విద్యార్థుల సామర్థ్యం ముందుగా పరీక్షించి దానినీ పెంచేందుకు దృష్టి సారించాలని అన్నారు. ఉన్న వనరులను ఉపయోగించుకొని ప్రతి పాఠ్యాంశం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులు అలవర్చు కోవాలని, వారి జీవితంలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేయాలని, చిన్న చిన్న నిరుత్సాహాలకు కృంగిపోవద్దని అన్నారు.**

# రమణగుట్టలో.. కబ్జా కహాని

**ఖమ్మం, ఫిబ్రవరి- 28:మహా:** ఖమ్మం నగరం కార్పొరేషన్ పరిధిలో 57 డివిజన్ లో రమణ గుట్టలో 64 వ సర్వే నెంబర్ లో గల 840 గజాల స్థలాన్ని ఆ డివిజన్ పరిధిలోని అధికార పార్టీకి చెందిన నేతలు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో నిర్మిస్తున్న నిర్మాణ పనులను స్థానికులు అడ్డుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు ఆ ప్రాంత మాజీ కార్పొరేటర్ పగడాల నాగరాజు స్థానికులు పోరాటానికి మద్దతు తెలిపి మీడియా తో మాట్లాడారు. 2018 లో అప్పటి తహసీల్దార్ శ్రీలత మహాత్మా జ్యోతి రావు పూలే కమ్యూనిటీ హాల్ నిర్మాణం మరియు ప్రాథమిక పాఠశాల నిర్మాణం కోసం కేటాయించారనీ, కానీ ప్రభుత్వం మారిన తరువాత ప్రస్తుతం స్థానిక కార్పొరేటర్ భర్త ప్లాట్స్ గా చేసి గుట్టు చప్పుడు కాకుండా అమ్ముతున్నారనీ ఆరోపించారు. జిల్లా మంత్రులు స్పందించి 57 డివిజన్ కార్పొరేటర్ భర్త భూ మాఫియా అరాచకాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రమణగుట్ట ప్రాంతంలో అత్యంత నిరుపేదలు నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని అలాంటి ప్రాంతంలో గత ప్రభుత్వం హాయంలో కమ్యూనిటీ హాల్ కోసం, బడి కోసం భూమిని కేటాయిస్తే ప్రస్తుత కార్పొరేటర్ కాంగ్రెస్ నాయకులు అనేక కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు.తక్షణమే కబ్జా నుండి భూమిని కాపాడి పేదలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# పోలీస్ అధికారులకు ఘన సన్మానం



**ఖమ్మం - మహా:** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించారు ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ సునీల్ దత్ స్వయంగా హాజరై విరమణ పొందిన పోలీస్ అధికారులకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ వీరు సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో తమ విధులను భాధ్యతాయుతంగా నిర్వహించారని ఎన్నో కఠిన పరిస్థితుల్లో ప్రజా శాంతిని కాపాడేందుకు అంకిత భావంతో సేవలందించారని అన్నారు వారి సేవలకు గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. పదవి విరమణ పొందిన అధికారులు కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు వీరి సేవలు పోలీస్ శాఖలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు కుటుంబ సభ్యులు కూడా ఈ విజయయాత్రలో భాగమని విధి నిర్వహణలో వారికి అందించిన సహాయాన్ని అభినందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లెక్కించదగిన స్థాయిలో వివిధ విభాగాల అధికారులకు సత్కారం అందించారు వీరిలో ఎల్ శ్రీనివాసరావు ఎస్సై ఖమ్మం కె మైసయ్య ఏఆర్ ఎస్సై ఎస్ వీరస్వామి ఏఆర్ ఎస్సై ఎండి అజ్మతుల్లా ఏఎస్సై తిరుమలయపాలెం ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ నరేష్ కుమార్ అదనపు డీసీపీ ప్రసాద్ రావు అదనపు డీసీపీ కుమారస్వామి ఏఆర్ ఏసీపీ నర్సయ్య సుశీల్ సింగ్ ఆర్ ఐ అప్పలనాయుడు పోలీస్ సంఘాల నేతలు వెంకటేశ్వర్లు మోహన్ రావు పంతులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రారంభమైన వీరబ్రహ్మేంద్ర స్వామి ప్రతిష్ఠా పూజలు

**కారేపల్లి ,మహా:** మండల కేంద్రమైన కారేపల్లిలో ప్రజల సహకారంతో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణం గత కొంతకాలం నుండి చేపట్టి పూర్తి చేసి స్వామివార్ల విగ్రహాలను ప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు శుక్రవారం నుండి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ప్రముఖ పురోహితులు దోనోజు పరిపూర్ణాచార్యులు ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాగశాలలో మంగళ వాయి ద్యాలతో ఉపనిషత్ పారాయణములు గ్రామ దేవత అనుజ్ఞ,గ్రామ తోరణములు,మహాగణపతి పూజ, పుణ్యాహవచన రక్షాబంధన పంచగవ్య ప్రాసన, చతుర్వాదార పూజ యాగశాల ప్రవేశం,అఖండ స్థాపన, అర్చన,పంచాజ్యాహుతులు గణపతి హెూమం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలలో తుమ్మోజు రామమూర్తి- ధనలక్ష్మి,వేములూరి కోటాచారి-సుజాత,పోలోజు నరసయ్య చారి-కమలమ్మ, అబ్బనపురి వెంకటేశ్వర్లు-విజయ,తాటికొండ వెంకటాచారి-సత్యవతి దంపతులు పీటలపై కూర్చొని హెూమాలతో పాటు పలు పూజ కార్యక్రమాలు శాస్త్రోకంగా నిర్వహించారు.



FOLLOW: @ANNTELUGU
1-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

## వృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మహా:** వృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం పాల్వంచలోని నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న ఐటిఐ విద్యార్థుల కు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిక్షణ కేంద్రంలోని అన్ని తరగతి గదులను పరిశీలించి శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ ఎలా ఉంది, ఏ కోర్స్ శిక్షణ తీసుకుంటున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వృత్తి విద్యలో శిక్షణ పొందిన విద్యార్థులు పరిశ్రమల స్థాపన ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగొచ్చన్నారు. పదవ తరగతి తర్వాత ఐదు సంవత్సరాల పాటు విద్యను కొనసాగించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చు అని, అలాంటి వారికి తక్షణ ఉపాధి కల్పించే వృత్తి విద్యా కోర్సులు ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ అవకాశాలను పొందవచ్చు. ఇది వారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందన్నారు. ప్రపంచంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా సాంకేతిక సిబ్బంది డిమాండ్ బాగా ఉందని, విద్యార్థులు వృత్తి విద్య కోర్సులు మరియు శిక్షణ పూర్తి చేయడం ద్వారా మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చు అని కలెక్టర్ తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి అయిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందించారు. కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్, శిక్షణ కేంద్ర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

**వైరా, ఫిబ్రవరి 28, మహా:** మండల పరిధిలో రెబ్బవరం గ్రామానికి చెందిన కాంపల్లి రేణుక ప్రసవ నొప్పులు రాగా 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బోనకల్ 108 సిబ్బంది కోట భాను సహాన్ మిడిదిడ్డి మిథున్ చక్రవర్తి రెబ్బవరం



చేరుకొని ప్రసవ వేదనతో ఉన్న గర్భిణీ స్త్రీని అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే సమయంలో వైరా వద్దకు రాగా నొప్పులు విపరీతంగా రావటం వలన అంబులెన్స్ లోనే ప్రసవించడం జరిగింది, బాధితురాలికి 108 సిబ్బంది కాన్పు చేసి వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవల కోసం ఆసుపత్రిలో చేర్చడం జరిగింది,ఈ కాన్పు లో రేణుకకు ఆడ శిశువు జన్మించడం జరిగింది,తల్లి బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు.



# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధే జిల్లా పోలీసుల ధ్యేయం: ఎస్పీ రోహిత్ రాజు

**దుమ్ముగూడెం,మహా:** ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధే పోలీసుల ప్రధాన ధ్యేయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్పష్టం చేశారు. శుక్రవారం దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు.దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంత యువత కోసమే సుమారుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో పోలీసుల ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.త్వరలోనే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించనున్నామన్నారు. దుమ్ముగూడెం మండలం నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి,జిల్లాకి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు.జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా



తెలియజేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసు శాఖ తరపున వివిధ రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ మంచిగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఇటీవల అండర్-19 మహిళల క్రికెట్ వరల్డ్ కప్ లో అత్యద్భుత ప్రతిభ కనబరిచి ఇండియా కప్ ను సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొంగడి త్రిష కూడా మన జిల్లా ఏజెన్సీ ప్రాంత వాసి కావడం ఎంతో గర్వకారణమని తెలిపారు.క్రీడాకారులందరూ అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అనంతరం పోక్సో కేసులలోని నిందితులకు ప్రస్తుత చట్టాలప్రకారం ఏ విధమైన శిక్షలు అమలు అవుతున్నాయో వివరించారు.ఈ వాలీబాల్ మండల స్థాయి టోర్నమెంటును అద్భుతంగా ఏర్పాటు చేసిన దుమ్ముగూడెం పోలీసులను మరియు భద్రాచలం ఏఎస్పీని అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్ ,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్, 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రేవతి అర్జునన్,దుమ్ముగూడెం సిఐ అశోక్,ఎస్సైలు వెంకటప్పయ్య,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

**కూసుమంచి, ఫిబ్రవరి 28, మహా:** చిట్టి బుర్రలకు పదును పెట్టారు. అద్భుతమైన ఆవిష్కరణలు రూపొందించి అబ్బుర పరిచారు. ఒక్కో నమునా దేనికదే ప్రత్యేకం.. ఎవరి ఆలోచనలు వారివే.. ఎటు చూసినా ఆలోచన రేకెత్తించే అంశాలు.. ఒక్కటి కాదు రెండు కాదు.. 150 పైగా నమునాలు.. కూసుమంచి గ్లోబల్ రెయిన్ బో పాఠశాలలో నిర్వహించిన సైన్ ఫెయిర్ లో నమునాలు ఔరా అనిపించాయి. మెరుగు పెడితే మెరికలం.. సానబడితే వజ్రాలం.. అవకాశమొస్తే ఆకాశాన్నీ అధిగమిస్తాం.. అని తమ వినూత్న ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు నిరూపించారు. స్టూడెంట్స్ సృజనాత్మకతకు టీచర్ల సూచనలు జోడించి ప్రాజెక్టులు తయారు చేశారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా గ్లోబల్ రెయిన్ బో స్కూల్ లో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ ఆకట్టకుంది. చంద్రయాన్ రాకెట్ ప్రయోగం, పర్యావరణాన్ని కాపాడే ఆలోచన, నీటి శుద్ధి యంత్రం, ఏటీఎం మిషన్ పనితీరు, సోలార్ నమునా, జేసీబీల తయారీ, రోబో, పెరిస్కోప్ తయారీ ఇలా 150 పైగా నమునాలను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలు భావి ఆవిష్కరణలకు అంకురాలుగా నిలిచాయి. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాడెంట్ మహ్మాద్ ఎర్షాద్ అహ్మాద్ మాట్లాడారు. విద్యార్థుల ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయన్నారు. చీకట్లో నుంచి వెలుగులోకి తీసుకువెళ్లే సాధనమే సైన్స్ అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని శాస్త్రీయంగా నిరూపించేదే సైన్స్ అని అన్నారు. మానవ జీవనం పరిణామ క్రమంలో ఎన్నో కొత్త ఆవిష్కరణలు సైన్స్ ద్వారా చేపట్టడం జరిగిందన్నారు .ప్రయోగాత్మక విద్య ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఇన్ చార్జులు జాహ్నవి, నరేంద్ర వర్మ,దామల్ల పాపారావు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .



మహా పత్రిక
ANN తెలుగు

# పునరుజ్జీవం సాధ్యమేనా?

## జిల్లాలో బిఆర్ఎస్ భవిష్యత్తు ప్రశ్నార్థకం?



**ఖమ్మం - మహా:** రాజకీయాల్లో శాశ్వత విజయం ఉండదు. ఒక్కొక్క సమయం ఒక్కో పార్టీకి, ఒక్కో నాయకుడికి అవకాశం కల్పిస్తుంది. కానీ, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నవారు నిలబడతారు, వృధా చేసుకున్నవారు పతనమవుతారు. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో గత రెండు దశాబ్దాలుగా పటిష్ఠంగా ఉన్న బిఆర్ఎస్, నేడు తనకు తానే తాళం వేసుకున్నట్లుగా మారిపోయింది. "వంద ఏళ్ల పాలన చేసినా, ఒక్క తప్పు చేసినా చరిత్ర మర్చిపోదు" అన్నట్లు, బిఆర్ఎస్ అధికారం ఉన్నప్పుడు చేసిన పొరపాట్లు, అనుసరించిన రాజకీయ తీరు, ప్రజలను పట్టించుకోకపోవడం ఇవన్నీ ఇప్పుడు తీవ్ర పరిణామాలను తెచ్చాయి. "అధికారాన్ని నమ్మిన వాడు ఆగమాగం అవుతాడు, ప్రజలను నమ్మిన వాడు నిలబడతాడు" అన్న సత్యాన్ని బిఆర్ఎస్ నేతలు గుర్తించలేకపోయారు. ఇప్పుడు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కోటగా మారిపోయింది. 10 అసెంబ్లీ స్థానాలు, 1 పార్లమెంటు స్థానం అన్నీ కాంగ్రెస్ వశమయ్యాయి. బిఆర్ఎస్‌కు అసలు రాజకీయ భవిష్యత్తే ఉందా? తిరిగి పుంజుకునే అవకాశముందా? లేక ఖమ్మం జిల్లాలో ఆ పార్టీ చరిత్రకే పరిమితం అవుతుందా? రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే దీనికి సమాధానం చెప్పబోతున్నాయి.

### ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పరాజయం .. ఊహించని క్షీణత

"ఒకసారి తలకిందులైతే, మళ్లీ నిలబడటం నిపుణుడికే సాధ్యం" అన్నట్లు, బిఆర్ఎస్‌కు తీరని దెబ్బ తగిలింది. 2014, 2018లో బలంగా నిలిచిన పార్టీ, 2023లో పూర్తిగా పతనం కావడం యాదృచ్ఛికం కాదు. పార్టీకి అధికారంలో ఉన్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం, నాయకత్వ వైఫల్యం, కార్యకర్తలతో విస్మరించిన తీరు, ప్రజలకు అందుబాటులో లేని పాలన ఇవి మొత్తం కలసి బిఆర్ఎస్ పతనానికి కారణమయ్యాయి. "తెగిన తాడు మళ్లీ కుట్టినా, ముడి మిగిలి పోతుంది" అన్నట్లు, ఈ నష్టం బిఆర్ఎస్ భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తుందనే మాటలు గట్టిగా వినిపిస్తున్నాయి.

### నాయకత్వ లోపం ... అధికారం ఉన్నా ప్రజల మద్దతు కోల్పోయిన నేతలు

"రాజకీయాల్లో గెలుపు ఎప్పుడూ ప్రజల చేతుల్లోనే ఉంటుంది" కానీ, బిఆర్ఎస్ నేతలు ఈ సత్యాన్ని గుర్తించలేకపోయారు. "నాయకుడు అంటే భయపెట్టేవాడు కాదు, నమ్మదగినవాడు" అన్న మాటకు విరుద్ధంగా వ్యవహరించడం, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కాకపోవడం ఇవి ఓటమికి ప్రధాన కారణాలు. 2018లో ఖమ్మం జిల్లాలో బలంగా ఉన్న బిఆర్ఎస్, 2023 నాటికి పూర్తిగా రాజకీయంగా అసమర్థతను ప్రదర్శించింది.స్థానిక నాయకులు ప్రజలను పూర్తిగా విస్మరించడం ఇవి పార్టీని నడిరోడ్డుపై నిలబెట్టాయి.

### పుంజుకోవాలంటే బిఆర్ఎస్ ఏం చేయాలి?

- నాయకత్వాన్ని పునర్వ్యవస్థీకరించాలి
- కార్యకర్తలతో మళ్లీ సంబంధాలను బలోపేతం చేయాలి
- ప్రజలకు చేరువయ్యే విధంగా స్థానిక సమస్యలపై పోరాటం చేయాలి
- పార్టీలో ఉన్న అసంతృప్తులను తొలగించి, కార్యకర్తలకు న్యాయం చేయాలి "సరైన సమయానికి సరిదిద్దుకోవడం తెలివితేట, ఆలస్యం చేస్తే చరిత్రలోనే మిగిలిపోవడం తప్పదు" అన్నట్లు, బిఆర్ఎస్ ఇప్పటికైనా మారకపోతే ఖమ్మం జిల్లాలో అది ఒక రాజకీయ జ్ఞాపకమే అవుతుంది. ఇంతకీ, ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ తిరిగి పుంజుకుంటుందా? లేక ఇది చివరి రోజులు అనుకోవాలా? రానున్న ఎన్నికలే దీనికి జవాబిస్తాయి!

### కాంగ్రెస్ విజయ రహస్యం ... ప్రజలకు చేరువైన పాలన

కాంగ్రెస్ గెలుపు అనేది యాదృచ్ఛికం కాదు. "పరిస్థితులను అర్థం చేసుకున్నవాడు ముందుకు సాగుతాడు" అన్నట్లుగా, కాంగ్రెస్ పార్టీ బలమైన వ్యూహాన్ని రూపొందించింది. రాబోయే గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు ఎన్నికలు బిఆర్ఎస్‌కు తుది పరీక్షగా మారబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కూడా ఓటమి ఎదురైతే, ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పూర్తిగా మాయమైపోయే ప్రమాదం ఉంది.

- ప్రజలకు నమ్మకమిచ్చే విధంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించింది.
- బిఆర్ఎస్ పాలనలోని లోపాలను ప్రజలకు చేరువగా వివరించింది.
- రాహుల్ గాంధీ ప్రచారం, రాష్ట్ర స్థాయి వ్యూహం .
  ఇవి కలిపి గట్టి ఆధిపత్యాన్ని సాధించాయి.
- ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లోనే ఉంటూ,
  వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశాడు.
- స్థానిక సంస్థల ఎన్నికలు ... బిఆర్ఎస్‌కు మరొక దెబ్బ పడతుందా?

### కార్యకర్తలను విస్మరించిన తీరు ... పార్టీకి చావుదెబ్బ

"పార్టీకి కార్యకర్తలే వెన్నెముక" అని అనేక నాయకులు చెబుతారు, కానీ ఆ మాటలను ఆచరణలో పెట్టడం అంతా వేరు. బిఆర్ఎస్‌లో పదవుల్లో ఉన్న నాయకులు కార్యకర్తలను పూర్తిగా విస్మరించారు. "పెట్టిన మొక్కనీ చూడనివాడు, అది ఎండిపోతే ఏడవడం ఎందుకు?" అన్నట్లు, పార్టీలో ఏ పనీ చేయని నాయకులు, ఇప్పుడు ఓటమికి కారణం కార్యకర్తలే అన్నట్లు మాట్లాడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. కార్యకర్తలను పట్టించుకోకుండా, నాయకులు అధికారం కోసం మాత్రమే పరితపించడంతో, వాళ్లు కాంగ్రెస్ వైపు మారిపోయారు. గ్రామస్థాయిలోనూ, పట్టణస్థాయిలోనూ క్యాడర్ పూర్తిగా మారిపోవడం, బిఆర్ఎస్ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చింది.

# విద్యార్థులు మంచిగా చదివి ఉన్నతులుగా ఎదగాలి



**కూసుమంచి, ఫిబ్రవరి 28, మహా:** చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థికి ఇంటర్మీడియట్ ఒక మైలు రాయి అని, ఈ టైమ్ లో విద్యార్థులు కష్టపడి చదువుకుని మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నతిగా ఎదగాలని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని కూసుమంచి గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఘనంగా విడ్కోలు కార్యక్రమం జరిగింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు, సెకండ్ ఇయర్ విద్యార్థులకు విడ్కోలు పలికే కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యార్థులు సందడి చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో విద్యార్థులు ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కూసుమంచి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూసుమంచి మండలం పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, మండల కేంద్రంలో జూనియర్ కళాశాల కావాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా తక్షణమే స్పందించిన మంత్రి అతి కొద్ది రోజుల్లోనే జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశారని తెలిపారు.

మహా పత్రిక
ANN తెలుగు



# కీచక లెక్చరర్

## లైంగిక వేధింపుల లెక్చరర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

- పోక్సో కేసు నమోదు చేసి, ఉద్యోగం నుంచి బహిష్కరించాలి
- మహిళ కళాశాలలో మహిళా సిబ్బందినే నియమించాలి
- విద్యార్థినుల భద్రతపై ప్రభుత్వ లక్ష్యం ఏమిటి?
- నిర్లజ్జమైన లెక్చరర్లను తక్షణమే శిక్షించాలి
- ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు
- వామపక్ష విద్యార్థి, యువజన, మహిళా సంఘాల తీవ్ర నిరసన



**ఖమ్మం- మహా:** విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి కళాశాలల బాట పడితే, అక్కడి లెక్చరర్‌గానే కాక, రక్షకుడిగా ఉండాల్సిన కొందరు బోధకులు నిందితులుగా మారిపోతున్న దురదృష్టకర పరిస్థితి చూస్తున్నాం. ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మైనర్ విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఓ లెక్చరర్‌పై పోక్సో కేసు నమోదు చేయాలని, అతన్ని ఉద్యోగం నుంచి బహిష్కరించాలని వామపక్ష విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ వ్యవహారంపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘాలు, ప్రభు త్వం తక్షణమే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించాయి.

### లెక్చరర్ వృత్తికి మచ్చ తెచ్చిన ఘటన

విద్యార్థినులకు బుద్ధి చెప్పాల్సిన లెక్చరర్లు, వారిని లైంగిక వేధింపులకు గురిచేస్తే, విద్యా వ్యవస్థ భద్రత గల్లంతవుతోంది. ఈ ఘటనలో నిందితుడైన లెక్చరర్ కళాశాలలో అసభ్యకరంగా ప్రవర్తించాడని విద్యార్థినుల వాపో. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు, బాలికల కళాశాలలో పురుష బోధకుల నియామకంపై కఠిన నియంత్రణలు అమలు చేయాల్సిన అవసరం ఉందని వామపక్ష నేతలు స్పష్టం చేశారు.

### పోక్సో, ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసులు

లైంగిక వేధింపులకు గురైన విద్యార్థిని మైనర్ కావడంతో నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని వామపక్ష సంఘాలు డిమాండ్ చేశాయి. అంతేగాక, బాధిత విద్యార్థిని ఎస్సీ వర్గానికి చెందినదని సమాచారం, అందువల్ల ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా నమోదు చేయాలని, ప్రభుత్వానికి వామపక్ష విద్యార్థి సంఘాలు గట్టి హెచ్చరిక ఇచ్చాయి.

### తక్షణమే ఉద్యోగం నుండి బహిష్కరించాలి

ఒక లెక్చరర్ విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడితే, అతన్ని ఉద్యోగం నుంచి తక్షణమే తొలగించాలని, ప్రభుత్వ కళాశాలలో ఇలాంటి వ్యక్తులకు స్థానం లేకుండా కఠినంగా వ్యవహరించాలని వామపక్ష విద్యార్థి, యువజన, మహిళా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ లెక్చరర్‌పై కఠిన చర్యలు తీసుకోకపోతే, రాబోయే రోజుల్లో మరికొంతమంది విద్యార్థినుల భవిష్యత్తును ఈ విధంగా నాశనం చేయగల ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

### ప్రభుత్వ కళాశాలలో మహిళా లెక్చరర్ల నియామకమే శరణ్యం

ప్రస్తుతం ప్రభుత్వ బాలికల కళాశాలలో 45 ఏళ్లకు పైబడిన పురుష లెక్చరర్లను నియమించరాదనే నిబంధనను పాటించకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వం తక్షణమే ఈ అంశంపై దృష్టి పెట్టి, బాలికల కళాశాలలో మహిళా సిబ్బందినే నియమించేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని వామపక్ష విద్యార్థి, , మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి.

### ప్రభుత్వం వెంటనే స్పందించాలి

విద్యార్థుల భద్రత విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తే, వామపక్ష విద్యార్థి సంఘాలు ఖమ్మం జిల్లా నుంచే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమవుతున్నాయి. 'ఇలాంటి లైంగిక వేధింపుల ఘటనలపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే, ప్రభుత్వ కళాశాలల ముందు నిరసన కార్యక్రమాలు తారాస్థాయికి తీసుకెళ్తాం' అని వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు.

### విద్యార్థి సంఘాల నేతల నిరసన

ఈ ఘటనపై వామపక్ష విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి, జార్జి రెడ్డి పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మంద సురేష్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మస్తాన్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేధింపుల లెక్చరర్‌పై కలెక్టర్‌కు వినతి



**ఖమ్మం - మహా:** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన లెక్చరర్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి, యువజన, మహిళా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముజ్మ్మల్ ఖాన్ ను కలసి, నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని, ఉద్యోగం నుంచి బహిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. విద్యార్థినుల భద్రతను నిర్ధారించేందుకు ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. నిందిత లెక్చరర్‌పై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయకపోతే, నిరసనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. బాలికల కళాశాలలో ఇకపై మహిళా లెక్చరర్లను మాత్రమే నియమించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు ఇటికల రామకృష్ణ, ప్రవీణ్, చింతల రమేష్, మెరుగు రమణ, పోటు కళావతి, మంద సురేష్, మస్తాన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ వీడు తండాలో వానరానికి అంత్యక్రియలు



**కూసుమంచి ఫిబ్రవరి 28, మహా:** కూసుమంచి మండలం భగత్ వీడు తండా గ్రామంలో శుక్రవారం మృతి చెందిన వానరానికి(కోతి)తండా స్థానికులు అంత్యక్రియలు నిర్వహించారు. నిత్యం ఉదయం, సాయంత్రం కోతులు గ్రామంలో సంచరిస్తూ ఉంటాయి. ఈ క్రమంలో ఓ కోతి చనిపోయి పడి ఉంది. గమనించి స్థానికులు ఒకరు గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూప్ లో ఫోటో పోస్ట్ చేయడంతో.. అందరూ అక్కడికి చేరుకున్నారు. వానరాన్ని ఆంజనేయునిగా భావించి డప్పు చప్పుల్లతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, గ్రామ ప్రజలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మేక జయమ్మ




**కామేపల్లి, ఫిబ్రవరి 28 (మహా ):** కామేపల్లి మండలం నెమలిపురి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేక జయమ్మ బాధ్యతాయుతంగా సమర్థవంతంగా విధులు నిర్వహించి సమగ్ర విద్యాభివృద్ధికి, సామాజిక అభ్యున్నతికి పాటుపడి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచారని మండల విద్యాశాఖ అధికారి గుగులోత్ వెంకట్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై. వెంకటేశ్వరరావు, గోవింద్రాల కాంప్లెక్స్ హెచ్ఎం డి. నాగేశ్వరరావు, కాంప్లెక్స్ సెక్రటరీ జి. లింగ నాయక్, నునావత్ వెంకన్న అన్నారు. గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన హెచ్ఎం మేక జయమ్మ పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. జయమ్మకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జయమ్మ అందించిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయుడు పనిచేసి సమాజంలో తగిన గుర్తింపును పొందాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదన్నారు. చేసే సేవను బట్టే సమాజంలో గురువులకు తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నెమలిపురి తండా పూర్వపు హెచ్ఎం పొట్ల నాగేశ్వరరావు, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి టీ. వెంకన్న, టీఎస్ టీటిఎఫ్ మండల అధ్యక్షులు జె. దేవ సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గుగులోతు బుజ్జి, పంచాయతీ కార్యదర్శి రామ్ లాల్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, రాము, గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని జయమ్మ ను సన్మానించి ఆమె సేవలను కొనియాడారు.

## గోదావరిలో మునిగి ఇద్దరు యువకులు మృతి



**మహా భద్రాచలం:** హైదరాబాద్, వికారాబాద్ కు చెందిన ఇద్దరు యువకులు కుటుంబంతో శుక్రవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చి గోదావరిలో లోతు తెలియక నీటిలో మునిగి మృతి చెందిన సంఘటన భద్రాచలంలో చోటు చేసుకుంది.రామయ్య దర్శనానికి కుటుంబ సభ్యులతో వచ్చిన పవన్ (20),హరిప్రసాద్ (18) ఇద్దరు యువకులు దర్శనానికి ముందు పుణ్య స్నానాలు ఆచరించే క్రమంలో గోదావరి స్నానాల ఘాట్ వద్ద శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగి గల్లంతయ్యారు.గజతగాళ్లు వెంటనే స్పందించి గాలించి ఒడ్డుకు చేర్చారు. కాని అప్పటికే యువకులు మృత్యువాత పడ్డారు.దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు తో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## టోల్ గేట్ వద్ద దివ్యాంగులుకు ఉపాధి అవకాశాలు కల్పించాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 మహా:** మండలం లోని పైనంపల్లి టోల్ గేట్ వద్ద దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీ.వీ. చలమయ్య కోరారు. శుక్రవారం టోలేట్ వద్ద బాధ్యులను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... మండలం లోని దివ్యాంగులకు అర్హత ను బట్టి టోల్ గేట్ లో ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఇరువైపులా కొంత స్థలం కేటాయిస్తే దివ్యాంగులు జీవనోపాధి కోసం చిరువ్యాపారాలు చేసుకుంటారని పేర్కొన్నారు. దివ్యాంగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎన్.జీ.ఆర్. ఫౌండేషన్ కార్యాలయంలో వ్యాపార నైపుణ్యం శిక్షణ పొందిన దివ్యాంగులకు సర్టిపికెట్లను అందించారు. ఈ –కార్యక్రమంలో జేఏసీ నాయకులు కొరివి వీరన్న, రామకృష్ణ, పాల్ తదితరులు పాల్గొన్నారు!

## బ్రతికుండగానే కార్డులు తొలిగింపు...!



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 మహా:** నిఘా నిద్రోతుంటే...నిర్లక్ష్యం పరుగులు తీస్తుంది... బ్రతికుండగానే రేషన్కార్డులో పేరు తొలిగించారు.. మరోక రెండు కుటుంబాలకు 26 ఏళ్ల క్రితం పెళ్లి అయితే.. నూతనంగా పెళ్లి అయిందని.. కార్డును తొలిగించారు..ఇలా మూడు కుటుంబాలను ఆకారణంగా కార్డులు తొలిగించారు. ఇదేమని అడిగితే ఇటు అధికారులు.. ఆటు డీలర్ సరైనా సమాధానం చెప్పటం లేదు...కార్డులు తొలిగించేందుకు ప్రభుత్వం కు చెందిన సైట్ ఓపెన్ చేయటం అధికారులు తప్ప మరెఎవరికి తెలియదు. ఈ విషయం పై అధికార యంత్రాంగం నిమ్మకునీరెత్తిన్నట్లుగా వ్యవహరిస్తోందని విమర్శలు వినవస్తున్నాయి... వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి గ్రామంలో వారం 10 రోజులలోనే మూడు కుటుంబాలకు చెందిన ప్రభుత్వ రేషన్కార్డులను తొలిగించారు. కనీసం ఆ కుటుంబాల పై ఎవరూ ఫిర్యాదు చేయలేదు... కార్డు వద్దని వారు దరఖాస్తు చేసుకోలేదు...ఎందుకు కార్డులు తీయాల్సి వచ్చిందో అర్ధం కాని పరిస్థితి నెలకొంది. ఇందుకు గల కారణాలు కూడ హస్యాస్పదంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన గరిడేపల్లి నర్సయ్య బ్రతికుండగానే.మృతి చెందినట్లుగా కార్డులో నుంచి పేరు ను తొలిగించారు. మల్లేబోయిన వీరబాబు కు గత 26 ఏళ్ల క్రితం వివాహామైంది.. వారికి ఇరువురు కుమార్తెలు ఉన్నారు. కానీ వారికి నూతనంగా వివాహం కావటం వలన కార్డు ను తీసేసినట్లు పేర్కోన్నారు.

## విజయవంతమైన సైన్స్ దినోత్సవం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 మహా:** మండలం లోని వివిధ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జాతీయ సైన్స దినోత్సవం విజయవంతమైంది. మండలం లోని సింగారెడ్డిపాలెం గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశాంప. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ పరికరాలను ఉపాధ్యాయులు పరిశీలించారు. గురుకుల ప్రిన్సిపాల్ యం.పద్మావతి మాట్లాడారు... సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకను వెలికితీస్తుందని అన్నారు. ఈ సైన్స దినోత్సవం విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెడీమెడ్ రంగంతో దుర్భరంగా మారిన దర్జీలు బ్రతుకులు




**నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 మహా:** రెడీమేడ్ రంగం ప్రవేశంతో దర్జీల బ్రతుకులు దుర్భరంగా మారాయని నవభారత్ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెగ్గళం విశ్వనాధం ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం టైలర్స్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. మిషన్ కనిపెట్టిన విలియమ్స్ చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... టైలరింగ్ వృత్తి ద్వారా జీవనోపాధి పొందుతున్న దర్జీల నేడు పనులు లేక పస్తులు ఉంటే పరిస్థితులు ఉన్నాయని వాపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు, ఇండ్లు ను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అప్పారావు, ఏపూరి హరిప్రసాద్, వెంకట్రావ్, దాదామియా, సుబ్బారావు, సత్యం, జనార్ధన్, మురళీ, శ్రీను, సైదులు, గోవర్ధన్, వెంకటరత్నం, ఖాసిం, వెంకటి, విశ్వేశరరావు, గౌస్, రఫీ, మల్సూర్, రమేష్, ఉమర్, పాషా తదితరులు పాల్గొన్నారు.



# టార్గెట్ 30 రోజులు!

### - పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం , ఫిబ్రవరి- 28:మహా:** 30 రోజుల్లో పెండింగ్ లో ఉన్న 70 వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్.ఆర్.ఎస్. పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంటర్ పరీక్ష కేంద్రాలలో ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, పరీక్షలు సజావుగా నిర్వహించాలని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ రెవెన్యూ , ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి బృందంగా పని చేస్తేనే ఎల్ఆర్ఎస్ లో పురోగతి సాధ్యమని అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంపీఓ, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.జిల్లాలో 70 వేల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందని, ప్రతి రోజు ఎంత మేరకు దరఖాస్తులు పరిష్కరించవచ్చు పరిశీలించి, ప్రతి బృందానికి లక్ష్యాలు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. పనుల పురోగతిని కలెక్టర్ గా తాను ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని, 30 రోజుల వ్యవధిలో 70 వేల దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. 9 వేల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను జిల్లాలో ఆమోదించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. క్రమబద్ధీకరణ లేని పక్షంలో అక్రమ నిర్మాణాల తొలగింపు ఉంటుందని, నిర్మాణాలకు అనుమతి ఉండదని వారిని ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డిఎం–హెచ్ఓ డా. కళావతి బాయి, ఆర్డీవోలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఆర్టిసి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాలేరు చిన్న కాలువకు వారబందీని వెంటనే రద్దు చేయాలి



**కూసుమంచి, ఫిబ్రవరి 28, మహా:** ఖమ్మం జిల్లాలో ఖమ్మం పట్టణానికి 30 కిలోమీటర్ల దూరంలో మంచినీటి చెరువుగా ఉన్నటువంటి పాలేరు చెరువుని రిజర్వాయర్ గా మార్చేటప్పుడు పాలేరు చెరువు కింద ఉన్న రైతులకు పూర్తిగా నీరు అందించిన తర్వాతనే క్రింది ప్రాంతాలకు నీరు విడుదల చేస్తామని ఆనాటి పాలకులు అధికారులు హామీలు ఇవ్వడం ఈ ప్రాంత రైతులు మానవతా దృక్పథంతో అంగీకరించడంతో ఈనాడు ఖమ్మం జిల్లాలో 1747 హెక్టార్ల విస్తరణ కలిగినటువంటి ఈ రిజర్వాయర్ 2.5 టిఎంసిల నీటి నిలువలతో పాలేరు నుండి 75 నుండి 100 కి.మీ ప్రాంతం వరకు త్రాగు నీటిని సాగునీటిని అందించే జల కేంద్రంగా ఉండటం ఈ ప్రాంత ప్రజలకు గౌరవాన్ని నింపుతున్నట్టుగా ఉన్నది కానీ దురదృష్టవశాత్తు పాలకుల అధికారుల నిర్లక్ష్యంతో గతంలో చేసుకున్న ఒప్పందాన్ని పక్కకు నెట్టి రిజర్వాయర్కు దిగున కిలోమీటర్ల లోపే పోయిన సంవత్సరం 4 వేల ఎకరాల వరి పొలాలు చెరుకు ఎండిపోవడం దురదృష్టకరం ఇది రిజర్వాయర్ నింపడంలో పద్ధతి ప్రకారం నీరు విడుదల చేయడంలో అధికారుల నిర్లక్ష్యం పాలకుల అశ్రద్ధ రైతులను కోట్ల రూపాయల నష్టపోయారు గత సంవత్సరం రైతులు పంటలు వేసుకోవటానికి అంగీకరించినటువంటి ప్రభుత్వాలు అటు తర్వాత పంటను ఎండిపోతున్న పట్టించుకోకపోవడం దురదృష్టకరం అలాగే టిఆర్ఎస్ గవర్నమెంట్ తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం కింద ఖమ్మం వరంగల్ సూర్యాపేటకు త్రాగునీటి అవసరాలకు కూడా వినియోగించుకోవడం ఒక మేరకు సంతోషకరమైనప్పటికీ రిజర్వాయర్ తల భాగంలో ఉన్న కొన్ని వేల మంది రైతుల పంటలు ఎండిపోవడం బాధాకరం ముందు జాగ్రత్త గా నీటి నిలువలు చేయాలని చెప్పేసి అనేక సందర్భాలలో రైతు సంఘాలు విజ్ఞప్తి చేసినప్పటికీ రిజర్వాయర్కు మించినటువంటి నీటి వినియోగాన్ని చేసుకుంటూ స్థానిక రైతులని పంటలు పండించుకోకుండా ఇబ్బందులను పెడుతున్నటువంటి పరిస్థితి సరైనది కాదని అనేక సందర్భాల్లో తెలంగాణ రైతు సంఘం స్థానిక ప్రజా ఉద్యమాలు జరిపింది చాలా సందర్భాల్లో లాఠీ చార్జీలు అరెస్టు చేయడం జరిగింది రైతుల ఆగ్రహానికి గురై గేట్లు తెరవడానికి వెళ్ళినప్పుడు పోలీసుల ద్వారా బయటికి నెట్టివేసి గేట్లకు వెల్డింగులు వేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎవరైనా రైతులు గేట్లు తెరిస్తే జైలుకి పంపిస్తామని అరెస్టు చేస్తామని బెదిరించడం జరిగింది ఈ సందర్భంలోనే సుమారు 4000 ఎకరాలలో ఎకరానికి 20 నుంచి 25 వేల పెట్టుబడి పెట్టి కూడా రైతులు పంట నష్టపోవటం ఆనాటి నుంచి ఈనాటి వరకు పాలకులు మాటలు నమ్మి ఈ ప్రాంత రైతులు మోసపోయారని దీన్ని బట్టి అర్థమవుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజు, బిక్కసాని గంగాధర్, జిల్లా నాయకులు మల్లెల సన్మత్రావు ఎడవెల్లి రమణారెడ్డి కుటుంబరావు, పందిరి వీరారెడ్డి, రంగయ్య, మొదలుకున్నవారు పాల్గొన్నారు

FOLLOW: @ANNTELUGU
1-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ప్రాణం తీసిన ఇసుక రవాణా

- చర్లలో దారుణం - అక్రమ రవాణా బీభత్సం
- గిరిజనుని పైకి దూసుకెళ్లిన ఇసుక ట్రాక్టర్
- ఒకరు మృతి -మరొకరు ప్రాణాపాయ స్థితిలో
- అక్రమ ఇసుక రవాణాపై స్థానికుల ఆగ్రహం

**చర్ల మండలంలో అక్రమ ఇసుక రవాణా విషాదాన్ని మిగిల్చింది. అర్ధరాత్రి సమయంలో నిర్లక్ష్యంగా నడిపిన ట్రాక్టర్ నిద్రిస్తుండగా గిరిజనులను తొక్కేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాకు చెందిన కుంజంషన్ను అనే యువకుడు మృతి చెందగా, శ్యామలచెన్ను అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.**

చర్ల మండలంలోని గోదావరి పరిసర ప్రాంతాల్లో ఇసుక మాఫియా ఘాటుగా దూసుకుపోతోంది. అధిక లాభాల కోసం స్థానిక గిరిజనులను పట్టించుకోకుండా ట్రాక్టర్లతో అనుమతిలేకుండా ఇసుక రవాణా జరుగుతోంది. ఈ అక్రమ రవాణా వల్ల రహదారులపై ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనలో మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని, గాయపడిన వ్యక్తికి మెరుగైన చికిత్స అందించాలని గిరిజన సంఘాలు, హక్కుల సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. అక్రమ ఇసుక రవాణాపై ప్రభుత్వం గట్టిగా స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మరలిపోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘటన ఎలా జరిగింది?

గుంపెనగుడెం గ్రామ పరిసరాల్లో అక్రమ ఇసుక రవాణా పెద్ద ఎత్తున జరుగుతున్న విషయం తెలిసిందే. గురువారం అర్ధరాత్రి సమయంలో ఇసుక ట్రాక్టర్లు వెళుతుండగా, అజాగ్రత్తగా నడిపిన ట్రాక్టర్ నిద్రిస్తుండగా గిరిజనుల పైకి వెళ్లింది. దీంతో కుంజంషన్ను అక్కడికక్కడే మృతి చెందాడు. శ్యామలచెన్ను తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## ప్రభుత్వంపై మండిపాటు

**ఈ దారుణ ఘటనపై స్థానిక గిరిజనులు, గ్రామస్తులు తీవ్రంగా స్పందించారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని గతంలో అనేక మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా, చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.**